వేధిస్తున్న భవనాల కొరత

- బొమ్మలరామారంలో ఆరు ఆరోగ్య ఉప కేంద్రాలకు లేని సొంత భవనాలు
- నిధులు మంజూరైనా నిర్మాణాలకు నోచుకోని వైనం

బొమ్మలరామారం: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ఆరోగ్యాన్ని కాపాడేందుకు బొమ్మలరామారం మండల పరిధిలో గల ఆరోగ్య ఉప కేంద్రాలకు పక్కా భవనాల కొరత నెలకొంది. మండల కేంద్రంతో పాటు మర్యాల, జలాల్‌పూర్, మైలారం, రాంలింగంపల్లి, లక్ష్మీతండా, చీకటిమామిడి గ్రామాల్లో ఏడు ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. మర్యాల, జలాల్‌పూర్ గ్రామాల్లో గల సబ్ సెంటర్లకు మాత్రమే పక్కా భవనాలు ఉండగా అవి కూడా శిథిలావస్థకు చేరాయి. ఇటీవల మర్యాల సబ్ సెంటర్‌కు ఎంఎల్‌సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి నిధుల ద్వారా భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మిగిలిన ఆరు సబ్ సెంటర్లకు భవనాల కొరత వేధిస్తోంది.

ఇరుకు గదులతో ఇబ్బందులు..

ఆరోగ్య ఉప కేంద్రాలకు పక్కా భవనాలు లేక వైద్య సేవలు అందించేందుకు ఇబ్బందులు నెలకొంటున్నాయి. పీహెచ్‌సీ సబ్‌సెంటర్ నిర్వహణకు చీకటిమామిడిలో పాత గ్రామ పంచాయతీ భవనం వినియోగిస్తున్నారు. రాంలింగంపల్లిలో కొత్త జీపీ భవనంలో కొనసాగుతోంది. మైలారంలో జీపీలోని ఓ ఇరుకు గదిలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో సబ్ సెంటర్‌ను పాత కేజీబీవీ భవనంలో నిర్వహిస్తున్నారు. లక్ష్మీతండాలో భవన సదుపాయం లేక అంగన్‌వాడీ కేంద్రాన్ని ఉపయోగిస్తున్నారు. కాగా.. ప్రభుత్వం పల్లె దవాఖానా లకు డాక్టర్ పోస్టులను మంజూరు చేసింది. ఇప్పటికే మర్యాల, జలాల్‌పూర్, రామలింగంపల్లి సబ్ సెంటర్లకు ఆయుష్ డాక్టర్లు నియామకమవ్వగా వారు శిక్షణలో ఉన్నారు. మరో నాలుగు సబ్ సెంటర్లకు డాక్టర్లు వచ్చే అవకాశం ఉంది.


లక్ష్మీతండాలో అంగన్‌వాడీ కేంద్రంలో కొనసాగుతున్న ఆరోగ్య ఉపకేంద్రం


మైలారంలో పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఆరోగ్య ఉపకేంద్రం

సమన్వయం లోపం..

ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనా ప్రజాప్రతినిధుల సమన్వయం లోపం కారణంగానే భవనాలు నిర్మాణాలకు నోచుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సబ్ సెంటర్లు ఉన్న గ్రామాల్లో పక్కా భవనాల కోసం ఒక్కో సబ్ సెంటర్‌కు రూ.20లక్షల చొప్పున ప్రభుత్వ నిధులు అందుబాటులో ఉన్నాయి. ఆయా గ్రామాల్లో 400 నుంచి 600 గజాల స్థలం ఇస్తే సబ్ సెంటర్‌తో పాటు ఏఎన్‌ఎం క్వాటర్స్ సైతం నిర్మించనున్నారు.

పక్కా భవనాలు మంజూరు చేయాలి



ప్రతి సబ్ సెంటర్‌కు పక్కా భవనాలు మంజూరు చేయాలి. వైద్య సిబ్బంది, భవనాల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరకొర వసతులు, ఇరుకు గదులతో ఇక్కట్లు పడుతుండడంతో ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు ఆసక్తి తగ్గుతోంది. భవనాలకు నిధులు మంజూరైనా నిర్మించేందుకు మీనమేషాలు లెక్కించడం సరికాదు.

– సుర్వి వెంకటేష్ గౌడ్, మైలారం

నిధులు మంజూరయ్యాయి



ఆరోగ్య ఉప కేంద్రాలకు పక్కా భవనాల కోసం ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం. మండల కేంద్రంలోని సబ్ సెంటర్‌కు స్థల పరిశీలనలో ఉండడంతో అది పెండింగ్‌లో ఉంది. మిగతా 5 సబ్ సెంటర్ల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు స్థల సేకరణ చేస్తే పక్కా భవన నిర్మాణ పనులు మొదలుకానున్నాయి.

– శ్రావణ్ కుమార్, మండల వైద్యాధికారి, బొమ్మలరామారం

క్లుప్తంగా

వాటర్ క్యాన్ల పంపిణీ

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి, బహదూర్‌పేట గ్రామ ప్రజలకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి నోములు చంద్రశేఖర్, కర్రె అజయ్, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ విద్యార్థి దినోత్సవం


వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏబీవీపీ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో ఏబీవీపీ భువనగిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ విద్యార్థి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వివేకానంద విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశ విద్రోహ శక్తులను తరిమికొట్టే దిశగా ఏబీవీపీ పనిచేస్తుందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు సంఘం దేశం కోసం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చిబాబు, సామల సాయి, మణికంఠ, అక్షయ్, కార్తీక్, సంజన, సాయి కుమార్, సాయి తేజ, విశాల్ రెడ్డి పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి


సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మోటకొండూర్ : మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ మండల కార్యాలయం ఎదుట గాయకుడు సాయిచంద్ చిత్రపటానికి ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గౌరయ్య, భూమండ్ల శ్రీనివాస్, సుధీర్, బురాన్, బోట్ల మహేష్, కొల్లూరి మల్లేష్, మల్లేష్ పాల్గొన్నారు.

చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బాలరాజు

రాజాపేట : జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బింగి బాలరాజును నియమిస్తూ ఆదివారం ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజాలు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

స్రవంతిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

చౌటుప్పల్ : పీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి నల్ల నరేందర్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి లందగిరి భీమయ్య, మైనార్టీ సెల్ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ఎస్‌కె.జానిబాబులు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని రాజీవ్‌స్మారక భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం పని చేస్తున్న మహిళా నాయకురాలిపై ఆరోపణలు చేయ డం సరికాదన్నారు. కార్యక్రమంలో బడేసాహెబ్, జనార్దన్, ఆవుల ఏసుదాసు, తొర్పునూరి శ్రీకాంత్, సామకూర రాజయ్య, లింగస్వామి, రమేష్, రాము, శ్యామ్, కె.లింగస్వామి, గౌతమ్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి : మండలంలోని సూరేపల్లి నుంచి శివారెడ్డిగూడెం వరకు బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం సూర్యపల్లి ఆకుతోట బావి తండా, పచ్చర్లబోడు తండా గ్రామస్తులు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, కేశపట్నం రమేష్, ఓం ప్రకాశ్, కేతావత్ మహేందర్, లక్ష్మీమైసయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషిచేయాలి


మాట్లాడుతున్న కృష్ణాచారి

బొమ్మలరామారం : టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని పార్లమెంట్ భువనగిరి నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు కృష్ణాచారి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం టీడీపీ జెండా పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంపద సృష్టించిన ఘనత టీడీపీ అధినేత చంద్రబాబుదే అన్నారు. కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రేగు బాలనర్సయ్య, మండల అధ్యక్షుడు శాగంటి బాల్ నర్సింహా, అనంతుల నర్సింహ రెడ్డి, కార్యదర్శి గుండా భాస్కర్, శాగంటి కృష్ణ, బాలయ్య, నర్సింహ, యాదయ్య, రాములు, మేకల శంకర్, పండుగ నర్సింగ్ రాజ్, కల్లెం బాబురావు, బండకింది కృష్ణ, చిత్తర్ల శ్రీనివాస్, ఎడవల్లి సత్తయ్య, కందుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలంతా సంఘటితంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : పద్మశాలీలంతా సంఘటితంగా ఉండాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామా శ్రీనివాస్ అన్నారు. పద్మశాలీ సంఘం నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణ కేంద్రానికి చెందిన చిరందాసు ధనుంజయ అభినందన సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులస్తులంతా సంఘటితంగా ఉండడంతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. చేనేత కార్మికుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు చిరందాసు ధనుంజయ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పద్మశాలి సంఘానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్, చంచాల నాగభూషణం, తడక రమేష్, రాపోలు వీరమోహన్, సిద్దుల పద్మ, బొల్ల సంపత్, అందె జ్యోతి, గోశిక స్వామి, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, గోశిక బాలరాజు, నర్సింహ్మా, కర్నాటి అంజయ్య, అంకం మరళి, కటకం వెంకటేశం, రవీందర్ ఉన్నారు.

ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం


మాట్లాడుతున్న సంజీవరెడ్డి

మోటకొండూర్: వచ్చే ఎన్నికల్లో ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలో గ్రామశాఖ ఎన్నికలను త్వరలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యకర్త బాల్ద రాజు తండ్రి పెద్దమల్లయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రంగయ్య, శ్రీనివాస్, శ్రీశైలం, సుబ్రహ్మణ్యం, మహేందర్, జహంగీర్, ఎల్లారెడ్డి, వెంకటయ్య, విఠల్‌రెడి పాల్గొన్నారు.

11న ప్రజావేదిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలో జాతీయ ఉపాధిహామీ పథకం కింద 2022–23 సంవత్సరంలో చేపట్టిన పనులపై సోమవారం ఆయా గ్రామాల్లో 14వ విడత సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఈజీఎస్ ఏపీఓ కృష్ణమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11న మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీపై ప్రజావేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఘనంగా ఆంథోళ్ మైసమ్మ బోనాల మహోత్సవం


బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు


అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలోని శ్రీ ఆంథోళ్ మైసమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారికి నైవేద్యం, గణపతి పూజ, నవగ్రహపూజ, మండపారాధాన, చండీయాగం వంటి పూజలు చేశారు. జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు పా ల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ లయ ఈఓ సల్వాది మోహన్‌బాబు, సింగిల్‌విండో చైర్మన్ చితంల దామోదర్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్‌రావు, ఆర్‌ఎస్‌ఎస్ మండల కన్వీనర్ కొత్త పర్వతాలు, ఉపసర్పంచ్ ఎం.కృష్ణ, బీఆర్‌ఎస్ పార్టీ మండల, మున్సిపల్ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బాబు, ప్రతాప్‌రెడ్డి, శంకరయ్య, రమేస్, నవీన్‌కుమార్, ఎర్రయ్య, పొన్నయ్య, శ్రీధర్, మహేందర్, రాజీవ్, చంద్రశేఖర్, మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.


బొమ్మలరామారం : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

జలాల్‌పూర్ గ్రామంలో..

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో ఆదివారం బోనాల పండుగను నిర్వహించారు. మహిళలు ఊరేగింపుగా డప్పుల చప్పుళ్లతో శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలతో వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగిశెట్టి వెంకటేష్, ఎంపీటీసీ నర్సింహులు, కొలను చంద్రశేఖర్ రెడ్డి, మోటే గట్టయ్య, మహేందర్ రెడ్డి, నర్సింహాచారి,రంగపురం స్వామి పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

ఆలేరురూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి, బీర్ల ఐలయ్యలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎజాజ్, వెంకటేశ్వర్లు పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రాజాపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. సమ్మె భాగంగా పంచాయతీ కార్మికులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బాలెంల సైదులు అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో పంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా బాలెంల సైదులు కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి రూ.5వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో బీరప్ప, నరందర్, జీవన్, ఉపేందర్, లక్ష్మన్, వరుణ్ పాల్గొన్నారు.

రామన్నపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. సమ్మెలో భాగంగా వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, నకిరేకంటి రాము, శుభకోటి శ్రీనివాస్, లింగయ్య, బొడ్డు సాలయ్య, గాదె ఎల్లయ్య, దండిగ సైదులు, ఎండీ బాబు, పాలెం స్వామి, తుంగ యాదగిరి, మెండె లావణ్య, కోయగూరి ఆంజనేయులు, ముత్యాల సాయిలు, బొడ్డు రమేష్, కాడె యాదయ్య, రేణుక, భాగ్య,లక్ష్మమ్మ, సుగుణమ్మ, బూడిద మారయ్య, సైదులు పాల్గొన్నారు.


రాజాపేట : సమ్మెలో పాల్గొని నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

సమ్మెకు మద్దతు..

చౌటుప్పల్ : పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. సమ్మెకు సీపీఐ మండల కార్యదర్శి శేఖర్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రామలింగం, వెంకటేష్, నర్సింహ,యాదయ్య, ధనమ్మ, లక్ష్మమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, యాదమ్మ, బాలయ్య, రమేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.


ఆలేరురూరల్ : సమ్మెలో పాల్గొని మద్దతు తెలుపుతున్న బీర్ల అయిలయ్య


అడ్డగూడూరు : పంచాయతీ కార్మికులకు విరాళం అందజేస్తున్న సైదులు


రామన్నపేట : సమ్మెలో పాల్గొన్న కార్మికులు

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : ప్రభుత్వ విప్


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి: నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మాధాపూర్‌లో తుర్కపల్లి, బొమ్మలారామారం మండలాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీలో నాయకులు , కార్యకర్తల మధ్య ఉన్న అంతర్గత విషయాలు, అభివృద్ధి, పార్టీ కార్యకర్తల మనోభావాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, నవీన్‌కుమార్ బొమ్మలరామం మండల అధ్యక్షుడు బొలగాని వెంకటేశ్‌గౌడ్, పీఏసీఏస్ తుర్కపల్లి చైర్మన్, బొమ్మలరామారం పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్‌నర్సింహ, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, అమలబాల క్రిష్ణ, సురేశ్, మల్లప్ప, మల్లేశ్, ఆంజనేయులు, సత్యనారాయణ, గట్టు నిఖిల్, హరినాయక్, కరుణాకర్ రెడ్డి, బద్దునాయక్, భాస్కర్‌నాయక్, అమరసింహ రెడ్డి పాల్గొన్నారు.

ఎండీ ఖాదర్‌కు ఘన నివాళి

ఆలేరురూరల్ : తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు ఇక్కుర్తి మాజీ సర్పంచ్ ఎండీ ఖాదర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం కేజేఎస్ గార్డెన్‌లో ఖాదర్ సంతాభ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరై ఖాదర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆలేరు పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు పుట్ట మల్లేషం , మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, అడెపు బాలస్వామి, ఆర్టీపీ మెంబర్ పంతం కృష్ణ, కౌన్సిలర్లు బేతిరాములు, నర్సింహులు, రమణారెడ్డి, కుండె సంపత్, పరమేశ్వర్, చింతకింది మురళి, సంతోష్, వెంకటేష్, మహేశ్వరి, సంపత్, గణేష్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

అభినయ శ్రీనివాస్‌కు పరామర్శ

మోత్కూరు : పితృ వియోగం పొందిన సినీ గేయ రచయిత దొంతోజు అభినయ శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం దొంతోజు బ్రహ్మాచారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, రైతు సంఘం మండల కోఆర్డినేటర్ కొండా సోంమల్లు, కోఆప్షన్ మెంబర్ గనగాని నర్సింహ, గుంటి దేవా తదితరులు పాల్గొన్నారు.


బ్రహ్మాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రామకృష్ణారెడ్డి

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త గొలనుకొండ అశోక్ వరంగల్ లో జరిగిన బీజేపీ బహిరంగ సభకు వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు తలకు తీవ్రగాయమైంది. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ రావు సమకూర్చిన రూ. 10 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సుధాకర్, బండారపు లింగ స్వామి, కమతాల అశోక్ రెడ్డి, రాచకొండ కృష్ణ, అనిల్ కుమార్, ఆనంద్, వెంకటేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన చిన్న మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఆదివారం ఆ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కడమంచి వస్తాద్ పరామర్శించి రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మాజీ ఉప సర్పంచ్ కప్పల లింగయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు జిలకర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


విద్యారంగంలో ఆరాధ్య ఫౌండేషన్ సేవలు విస్తరిస్తాం


మాట్లాడుతున్న తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్

మోత్కూరు : విద్యారంగంలో ఆరాధ్య ఫౌండేషన్ సేవలను విస్తరిస్తామని ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ అన్నారు. వాణిశ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మన పిల్లల బడి భవిష్యత్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. జగ్జీవన్‌రావ్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎస్.ఎన్.చారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ బాధ్యులు కె.వెంకటేశ్వర్లు, వెలిమినేటి జహంగీర్, సైమన్, గనగాని నర్సింహ, సోంబాబు గౌడ్, బుంగపట్ల యాకయ్య, వీరేందర్, సర్పంచ్ నాగయ్య, నరేష్, యాదయ్య, కుమారస్వామి, ఆచారి, రామబ్రహ్మం, సురేష్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే


వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పంగరెక్కల స్వామి, నాయకులు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి సర్వే

అడ్డగూడూరు : అడ్డగూడూరు మండల కేంద్రం నుంచి లక్ష్మీదేవికాల్వ గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ఆదివారం ఆర్‌అండ్‌బీ అధికారులు సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలెంల త్రివేణి, ఆర్‌అండ్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్ బోడ మల్లయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

బీబీనగర్: మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీటీసీ యాస భుజంగరెడ్డి ఇటీవల మృతి చెందాడు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి ఆదివారం భుజంగరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్ర పటానికి నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం భాస్కర్, జగన్మోహన్‌రెడ్డి, శ్యామ్‌గౌడ్, జంగారెడ్డి, వెంకటేష్, శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

వలిగొండ : విద్యుదాఘాతానికి గురై పాడి గేదె మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని అరూర్ మధిర జంగారెడ్డిపల్లెలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం .. ఆరూర్ మధిర జంగారెడ్డి పల్లెకు చెందిన వీర్లపల్లి చంద్రయ్య కు చెందిన పాడి గేదె రోజుమాదిరిగా మేత మేపాడనికి వచ్చి మేత మేస్తుండగా వ్యవసాయ భూమిలో ఉన్న విద్యుత్ వైర్లు తగిలి అక్కడికి అక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి గేదె విలువ సుమారుగా రూ. 80వేల ఉంటుందని తెలిపారు.

చిక్కుల వెంకటేశంకు సన్మానం


సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి : కాంగ్రెస్‌పార్టీ బ్లాక్ అధ్యక్షుడిగా ఎన్నికైన చిక్కుల వెంకటేశాన్ని ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మరపు రామకృష్ణ, గుండ్లపల్లి కృష్ణ, షేక్‌కరీం, ఓరుగంటి బాలకృష్ణ, గుండెగళ్ల నరేష్, షేక్ రఫీ, యాకుబ్, స్వామి, శ్రీను, నర్సింహ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు అన్నిరంగాల్లో రాణించాలి


రామన్నపేట : సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

రామన్నపేట : పద్మశాలీలు అన్నిరంగాల్లో రాణించాలని తెలంగాణ ప్రాంత పద్మశాలీల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పున్న వెంకటేశం, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొంగరి జానయ్య అన్నారు. ఆదివారం పద్మశాలీ అనుబంధ తెలంగాణ ప్రాంత పద్మశాలీల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రవ్వ పాండు, జెల్ల శ్రీనివాస్, బోగ భద్రయ్య, మిర్యాల శ్యాంసుందర్, కర్నాటి నరేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుర్రం పాండురంగం, నల్ల నర్సింహ, కోడెం రాములు, కైరంకొండ అమర్‌నాథ్ తదితరులు ఉన్నారు.